# వైద్య సేవలు విస్తృతపరచాలి

ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతానికి కృషి



- నాణ్యమైన వైద్యం అందించాలి
- సిబ్బంది సమయపాలన పాటించాలి
- సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

2



2

## నూతన కార్యాలయ నిర్మాణం జరిగేనా?

- స్థలం సరిపోక బాధితులకు ఇబ్బందులు
- రోడ్డుపైన వాహనాల పార్కింగ్
- ఎమ్మెల్యే గారు మీరైనా కనికరించరా!


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, జూన్ 09, 2025 | సంపుటి-1 సంచిక-179 పేజీలు-9

The Largest Readers Local Digital Daily






# నలిగిపోతున్న కానిస్టేబుళ్లు

## గాడి తప్పుతున్న నాలుగో సింహం

- కిందిస్థాయి ఉద్యోగులపై పెరుగుతున్న కక్షసాధింపులు
- తాజాగా కానిస్టేబుల్ సస్పెన్షన్‌తో వెలుగులోకి..
- పాత కక్షలతోనే ఇంచార్జి ఎస్పీకి ఫిర్యాదు ?
- విచారణ లేకుండానే సస్పెన్షన్
- అభాసుపాలవుతున్న ఖాకీలు

సిరి ఫోకస్

సమాజ రక్షణతో పాటు క్రమశిక్షణకు చిరునామాగా ఉండాల్సిన నాలుగో సింహం గాడితప్పుతోంది.. కంచె చేను మేస్తే అన్నట్లుగా కిందిస్థాయి ఉద్యోగులు తప్పు చేస్తే సరిచేయాల్సిన అధికారులే పగ, ప్రతీకారాల పేరుతో శిక్షించడం పరిపాటిగా మారుతోంది.. నిజంగా కిందిస్థాయి ఉద్యోగి నేరం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందే.. కానీ చిన్నపాటి తప్పిదానికి హెచ్చరికతో సరిపెట్టాల్సింది పోయి గతంలో తనకు ఇబ్బందులు కలిగించారని కక్షసాధింపు చర్యలకు పాల్పడడం మాత్రం సరికాదు.. తాజాగా మెదక్ రూరల్ ఎస్ఐ కొల్చారం కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేయడంతో ఎలాంటి విచారణ లేకుండానే ఇంచార్జి ఎస్పీ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.. దీంతో అధికారులు, కిందిస్థాయి ఉద్యోగుల మధ్య విబేధాలు తారా స్థాయిలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈ సంఘటనతో కిందిస్థాయి ఉద్యోగుల్లో అధికారుల పట్ల అసహ్యాభావన కలిగే ప్రమాదం ఉంది.. పై అధికారులు చేసే తప్పిదాలను కిందిస్థాయి ఉద్యోగులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుంటారు.. ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకంజ వేస్తారు.. ఇదే నేపథ్యంలో కిందిస్థాయి ఉద్యోగి పొరపాటు చేస్తే హెచ్చరిక జారీ చేసి సరిదిద్దాల్సిన అధికారులే గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని కక్షసాధింపులకు పాల్పడితే వారిలో భయాందోళనలు కలుగుతున్నాయి.. జిల్లాలో పోలీస్ శాఖలో ప్రతీకార చర్యలపై సిరి పత్రిక అందిస్తున్న ఫోకస్..

ఎఎస్ఆర్
(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3లో

నేరాల నియంత్రణలో, నేరాల పరిశోధ నాలు సీసీ కెమెరాల (నిఘా నేత్రాలు) పాత్ర ఎంతో కీలకమని చెప్పవచ్చు. జాతీయ రహదారిపై నేరాలు, ప్రమాదాలు ఎక్కడ జరిగిన నిఘా నేత్రాల ద్వారా తెలుసుకోవచ్చు.. అధికారులుఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఉన్నాయా? పని చేస్తున్నాయా లేదా అన్నది ప్రధాన ప్రశ్నగా మారింది. పర్యవేక్షణ లోపంతో సీసీ కెమెరాలు ఎందుకు పనికిరాకుండా పోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పని చేయని సీసీ కెమెరాల ప్లేస్ లో కొత్తవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నేరాల నియంత్రణకు, నిందితులను గుర్తించడంలో కీలకంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

-(సిరి న్యూస్, గుమ్మడిదల)



- మూడు రోజులు ముచ్చటగా మారిన వైనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- నిఘా నేత్రాలపై మున్సిపల్, పోలీస్ శాఖ నిఘా పెట్టేనా?

# నిద్రావస్థలో.. నిఘానేత్రం

4

జాతీయ రహదారిపై పనిచేయని సీసీ కెమెరాలు

## ఐక్యంగా ఉంటేనే సమాజంలో గుర్తింపు

- బీసీ కులగణనతో ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగుదల
- నీలంమధు ముదిరాజ్
- ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన

2



# నూతన కార్యాలయ నిర్మాణం జరిగేనా?

- స్థలం సరిపోక బాధితులకు ఇబ్బందులు
- రోడ్డుపైన వాహనాల పార్కింగ్
- ఎమ్మెల్యే గారు మీరైనా కనికరించారా!

**(గుమ్మడిదల, జూన్ 8 (సిరి న్యూస్):** తహసిల్దార్ కార్యాలయంలో స్థలం సరిపోక కార్యాలయానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మం డల కేంద్రమైన గుమ్మడిదలలోని తహసిల్దార్ కార్యాలయంకు నూతన భవనం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నూతన మండలంగా గుమ్మడిదల ఏర్పాటు జరిగిన తర్వాత తహసిల్దార్ కార్యా లయం పాత గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేయడం మూలాన పనుల నిమిత్తం మండల కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిత్యం ఏదో రకమైన రెవెన్యూకు సంబంధించిన పనుల కోసం మండల తహసిల్దార్ కార్యాలయానికి వస్తున్నారు. కార్యాలయానికి సంబంధించిన గదు లు సరిపోకపోవడం మూలాన ఇరుకు ఇరుకు గదుల లో రెవెన్యూ అధికారులు పనులను చేయడం జరుగుతుంది. దూర ప్రాంతాల నుండి మండల కేంద్రానికి పనులు నిమిత్తం వచ్చే వారికి మూత్ర విసర్జన చేయడానికి సైతం సరైన తీరులో లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మహిళల పరిస్థితి అయితే ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి ఎదురవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


### రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

గుమ్మడిదల తహసిల్దార్ కార్యాలయం నేషనల్ హై వే రోడ్డు పక్కన ఉండడం మూలాన వాహనాలను రోడ్డు పక్కన పార్కింగ్ చేయవలసిన పరిస్థితి వస్తుంది. రో డ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయడంతో హైవే పైన పోయే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



### నూతన భవన నిర్మాణం చేపట్టండి

మండల కేంద్రమైన గుమ్మడిదలలో నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణం చేపట్టాలని మండల ప్రజ లు కోరుతున్నారు. నూతన మండలం ఏర్పాటు జరిగిన తర్వాత మండల అభివృద్ధి కార్యాలయం నిర్మాణం చేపట్టడం జరిగింది. పోలీస్ స్టేషన్ నిర్మాణం పనులు కొన సాగుతున్నాయి. అదే విధంగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే గారిని మండల ప్రజలు కోరుతున్నారు. మండల అభివృద్ధి కార్యాలయానికి స్థానిక ఎంపిటిసిలు ఉన్నందున మండల అభివృద్ధి కార్యాలయం నిర్మాణం పనులను చురుకుగా చేపట్టారు. రెవెన్యూ కార్యాలయానికి రాజకీయ నాయకులు ప్రాతినిధ్యం ఉండకపోవటం మూలనా అంతగా పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.



# ఐక్యంగా ఉంటేనే సమాజంలో గుర్తింపు

- బీసీ కులగణనతో ముదిరాజ్ లు రాజకీయంగా ఎదుగుదల
- నీలంమధు ముదిరాజ్
- ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన

**అమీన్‌పూర్, జూన్ 8 (సిరి న్యూస్) :** ఐక్యమత్యంతో కలిసి ముందుకు నడిస్తేనే సమాజం లో గుర్తింపు గౌరవం దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నవ్య నగర్ రోడ్డు లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణనతో మన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులంతా రాజకీయంగా బలపడాలని సూచించారు.ముదిరాజుల రాజకీయంగా ఎదిగేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా అన్ని వర్గాలు రాణించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, చంద్రకళ గోపాల్, సాధువు మల్లేష్, నాయకులు తలారి రాములు, యాదగిరి, మన్నే రవీందర్,రత్నాల దశరథ్, జ్ఞానేశ్వర్, జిత్తయ్య,శ్రీశైలం, మల్లేష్, పాండు, శివ, కిషోర్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సేవలు విస్తృతపరచాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి
- నాణ్యమైన వైద్యం అందించాలి
- సిబ్బంది సమయపాలన పాటించాలి
- సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి, జూన్ 8 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలని మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు తార్కానాలుగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే సాధ్యపడుతుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ , సీజనల్ వ్యాధులపై రక్త నమూనాల సేకరణ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమగు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






- కిందిస్థాయి ఉద్యోగులపై పెరుగుతున్న కక్షసాధింపులు
- తాజాగా కానిస్టేబుల్ సస్పెన్షన్‌తో వెలుగులోకి..
- పాత కక్షలతోనే ఇంచార్జి ఎస్పీకి ఫిర్యాదు ?
- విచారణ లేకుండానే సస్పెన్షన్
- అభాసుపాలవుతున్న ఖాకీలు

**సమాజ రక్షణతో పాటు క్రమశిక్షణకు చిరునామాగా ఉండాల్సిన నాలుగో సింహం గాడితప్పుతోంది.. కంచె చేను మేస్తే అన్నట్లుగా కిందిస్థాయి ఉద్యోగులు తప్పు చేస్తే సరిచేయాల్సిన అధికారులే పగ, ప్రతీకారాల పేరుతో శిక్షించడం పరిపాటిగా మారుతోంది.. నిజంగా కిందిస్థాయి ఉద్యోగి నేరం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందే.. కానీ చిన్నపాటి తప్పిదానికి హెచ్చరికతో సరిపెట్టాల్సింది పోయి గతంలో తనకు ఇబ్బందులు కలిగించారని కక్షసాధింపు చర్యలకు పాల్పడడం మాత్రం సరికాదు.. తాజాగా మెదక్ రూరల్ ఎస్ఐ కొల్చారం కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేయడంతో ఎలాంటి విచారణ లేకుండానే ఇంచార్జి ఎస్పీ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.. దీంతో అధికారులు, కిందిస్థాయి ఉద్యోగుల మధ్య విబేధాలు తారాస్థాయిలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈ సంఘటనతో కిందిస్థాయి ఉద్యోగుల్లో అధికారుల పట్ల అసహ్యభావన కలిగే ప్రమాదం ఉంది.. పై అధికారులు చేసే తప్పిదాలను కిందిస్థాయి ఉద్యోగులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుంటారు.. ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకంజ వేస్తారు.. ఇదే నేపథ్యంలో కిందిస్థాయి ఉద్యోగి పొరపాటు చేస్తే హెచ్చరిక జారీ చేసి సరిదిద్దాల్సిన అధికారులే గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని కక్షసాధింపులకు పాల్పడితే వారిలో భయాందోళనలు కలుగుతున్నాయి.. జిల్లాలో పోలీస్ శాఖలో ప్రతీకార చర్యలపై సిరి పత్రిక అందిస్తున్న ఫోకస్..**

ఎఎస్ఆర్
(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# నలిగిపోతున్న కానిస్టేబుళ్లు

## గాడి తప్పుతున్న నాలుగో సింహం

మెదక్ జిల్లాలో విధులకు ఆటంకం కలిగించారనే నెపంతో ఓ కానిస్టేబుల్‌ను సస్పెన్షన్‌కు గురి చేసిన విషయం చర్చనీయాంశంగా మారింది. మెదక్ రూరల్ ఎస్.ఐ మురళీ తనిఖీల్లో భాగంగా ఇసుకను తరలిస్తున్నటిప్పర్‌ను పట్టుకున్నారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసే సమయంలో కొల్చారం పోలీస్ స్టేషన్‌కు చెందిన రాజ్‌కుమార్ అనే కానిస్టేబుల్ అడ్డుకొని విధులకు ఆటంకం కలిగించారని, అలాగే అక్రమ ఇసుక రవాణాకు ఎస్కార్ట్‌గా వ్యవహరించారన్న ఆరోపణతో ఇంచార్జి ఎస్పీగా ఉన్న రాజేష్ చంద్రకు ఫిర్యాదు చేశారు. దీంతో కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనలో విధులకు ఆటంకం కలిగించారనేది ఎస్ఐ ప్రధాన అభియోగం. అయితే ఈ వ్యవహారం వెనుక అసలు విషయం వేరే ఉందని ప్రచారం సాగుతోంది. సదరు కానిస్టేబుల్ రాజ్‌కుమార్ గత మూడేళ్ళ క్రితం ఎస్‌బి కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నప్పుడు హవేళీఘ ణపూర్ ఎస్ఐగా మురళీ విధులు నిర్వహిస్తున్నారు. ఇదే పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మరో కానిస్టేబుల్‌ను ఎస్ఐ మానసికంగా వేధించేవారని, ఈ నేపథ్యంలోనే ఆ కానిస్టేబుల్ ఇంకు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు, ఇందుకు సంబంధించిన ఫోటో పోలీసు వాట్సాప్ గ్రూపులో చక్కర్లు కొట్టడం, మీడియాకు సైతం లీక్ కావడంతో పెద్ద దుమారం చెలరేగింది. ఈ విషయం అప్పటి జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని దృష్టికి వెళ్ళడంతో ఎస్ఐ మురళిని తీవ్రస్థాయిలో మందలించినట్లు సమాచారం. అయితే తనపై ఫిర్యాదుకు కానిస్టేబుల్ రాజ్‌కుమార్ కారణమని ఎస్ఐ మనసులో కక్ష పెట్టుకున్నాడని బహిరంగంగా వినిపిస్తున్న ప్రచారం. తదనంతరం పలు ఆరోపణలపై ఎస్ఐ మురళిని ఇక్కడి నుండి బదిలీ చేశారు. ఇదంతా గతంలో మాట. మళ్లీ ఎస్ఐ మురళి మెదక్ రూరల్ ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టారు. తాజాగా బుధవారం నాడు తిమక్కపల్లి సమీపంలో రెండు ఇసుక టిప్పర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు ఎస్ఐ మురళి పట్టుకోవడం జరిగింది. ఈ టిప్పర్లకు కానిస్టేబుల్ రాజ్‌కుమార్ ఎస్కార్ట్‌గా వ్యవహరించడమే కాకుండా విధులకు ఆటంకం కలిగించాడనే ఆరోపణతో అతనిపై ఫిర్యాదు చేశారు. దీంతో ఇంచార్జి ఎస్పీ ఎలాంటి విచారణ చేపట్టకుండానే కానిస్టేబుల్‌ను సస్పెన్షన్ చేయడం జరిగింది. వాస్తవానికి ఇందులో కానిస్టేబుల్ తప్పు చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంలో తప్పులేదు. కానీ తన సొంత ఇంటికి ఇసుకను తరలిస్తున్నానని, ఇసుక దందా చేయడం లేదని ప్రాధేయపడినా ఎస్ఐ వినకుండా తనను సస్పెన్షన్ చేయించారనేది బాధితుని వాదన. గతంలో ఎస్ఐపై ఫిర్యాదుకు, బదిలీ ఘటనకు తనకు ఎలాంటి సంబంధం లేకున్నా కక్షసాధింపు చర్యలో భాగంగా కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌ను సస్పెన్షన్‌కు గురి చేశారని పలువురు కానిస్టేబుళ్ళు గుసగుసలాడుతున్నారు. అయితే కానిస్టేబుల్‌పై ఫిర్యాదు వచ్చినప్పుడు ఉన్నతాధికారులు విచారణ చేసి నేరం రుజువైతే అతన్ని సస్పెన్షన్ చేయాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి విచారణ చేయకుండానే సస్పెన్షన్‌కు గురి చేయడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఇటీవల కొల్చారం పోలీస్ స్టేషన్‌లో ఓ కానిస్టేబుల్ రూ.కోటికిపై అవినీతికి పాల్పడితే కేవలం అతన్నిజిల్లా హెడ్ ఆఫీస్‌కు అటాచ్ చేశార తప్ప సస్పెండ్ చేయలేదు. కేవలం తన ఇంటి నిర్మాణానికి ఇసుకను తరలిస్తున్నానని ప్రాధేయ పడినా వినకుండా సస్పెన్షన్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

### కక్ష సాధింపులతో అభాసుపాలు...

పోలీసు శాఖలో పనిచేసే కానిస్టేబుల్ నుండి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు వ్యక్తిగతంగా, శాఖాపరంగా ఎన్నో తప్పిదాలు చేస్తుంటారు. తప్పు చేస్తే ఎవరైనా సరే శిక్షకు అర్హులే. అయితే కొందరు అధికారులు ఇదే పనిగా కిందిస్థాయి ఉద్యోగులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఎస్బీ విభాగంలో పనిచేసే కానిస్టేబుళ్లు ఆయా పోలీస్ స్టేషన్లలో ఎస్.ఐలు, కానిస్టేబుళ్ళ పనితీరు, పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందే న్యాయంపై ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీకి సమాచారం అందించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే పోలీస్ స్టేషన్‌లో జరిగే అవకతవకలు, అక్రమాలు, విధుల పట్ల నిర్లక్ష్యంపై సమాచారం అందిస్తుంటారు. ఇదే వారిపాలిట శాపంగా మారుతోందని తెలుస్తోంది. అధికారి చేసే తప్పిదాలను ఉన్నతాధికారులకు చేరవేయడంతో వారిపై కక్షలు పెంచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. సమయం చూసి సదరు కానిస్టేబుళ్ళపై చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

### బలవుతున్నది ఎవరు ?

**పోలీసు శాఖలో అవినీతికి పాల్పడే పోలీసులపై కఠినంగా వ్యవహరించాల్సిందే. సమాజాన్ని గాడిలో పెట్టాల్సిన పోలీసు అధికారులు సైతం నిత్యం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. అధికారులు తప్పు చేసి దొరికిపోతే పరోక్షంగా కిందిస్థాయి ఉద్యోగులు బలవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ కిందిస్థాయి కానిస్టేబుళ్ళు తప్పుచేస్తే కాఠిన్యంగా వ్యవహరించే ఉన్నతాధికారులు వారికి అనుకూలంగా ఉండే అధికారులు తప్పు చేస్తే మాత్రం ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారనే వాదనలు లేకపోలేదు. ఏదిఏమైనా మెదక్ జిల్లా పోలీసు శాఖలో మాత్రం కానిస్టేబుల్ నుండి మొదలుకొని డీఎస్పీ స్థాయి వరకు వైషమ్యాలు, వైరుధ్యాలు తారాస్థాయికి చేరుకున్నాయనే ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పోలీసు శాఖలో నెలకొన్న అగాధాలను సరిదిద్దుతారా.. పోలీసు శాఖ అభాసుపాలు కాకుండా చర్యలు తీసుకుంటారా అనేది వేచిచూడాల్సిందే.**





# నిద్రావస్థలో.. నిఘానేత్రం



- జాతీయ రహదారిపై పనిచేయని సీసీ కెమెరాలు
- మూడు రోజులు ముచ్చటగా మారిన వైనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- నిఘా నేత్రాలపై మున్సిపల్, పోలీస్ శాఖ నిఘా పెట్టేనా?

**నేరాల నియంత్రణలో, నేరాల పరిశోధనాలు సీసీ కెమెరాల (నిఘా నేత్రాలు) పాత్ర ఎంతో కీలకమని చెప్పవచ్చు. జాతీయ రహదారిపై నేరాలు గాని ప్రమాదాలు గానీ ఎక్కడ జరిగిన మొదట అందరికీ గుర్తుకొచ్చేది నిఘా నేత్రాలలో బంధిస్తుంది.. ఆయా ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉన్నాయా లేవా అవి పని చేస్తున్నాయా లేదా అన్నది ప్రధాన ప్రశ్నగా మారింది. రోజురోజుకు పెరుగుతున్న నేరాల సంఖ్యను ఎదుర్కోవాలంటే సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించవలసిన అవసరం ఎక్కువగా ఉంది. సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి జరిగిన నేరాలను గుర్తుపట్టడంలో పూర్తి సహకారం సీసీ కెమెరాలు అందిస్తుంది. ప్రధానంగా నేరాలను అరికట్టాలంటే సీసీ కెమెరాలు పనితీరు మెరుగుపరచవలసిన అవసరం ఉంది. కానీ జాతీయ ప్రధాన రహదారి 765 డి పై ప్రమాదం జరిగితే తెలియడంతో పాటు అసాంఘిక సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ లోపంతో ఆ సీసీ కెమెరాలు ఎందుకు పనికిరాకుండా పోయినాయి.**

-(సిరి న్యూస్, గుమ్మడిదల)

### వివరాలకు వస్తే :

జాతీయ ప్రధాన రహదారి 765 డి పైన మండల కేంద్రమైన గుమ్మడిదల నుండి అన్నారం దోమడుగు బొంతపల్లి గ్రామాల వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఐమాక్స్ లైట్ లకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎటు చూస్తున్నాయో ఎవరికీ అర్థం కాని పరిస్థితి ఎదురవుతున్నాయి. రోడ్డుపైన పోయే వాహనాలను నిర్బంధించేది పోయి ఆకాశం వైపు, భూమి వైపు చూస్తూ ఉన్నాయి. ప్రస్తుతం ఎందుకు పనికి రాకుండా పోయినాయి. వాటికి తోడు ఐమాక్స్ లైట్ లకు నాయకులు బ్యానర్లను కట్టడం వలన కూడా కనిపించకుండా పోతున్నాయి. సీసీ కెమెరాలు ఉన్నచోట అటూ ఇటూ రెండు వైపులా బ్యానర్ కట్టడం మూలాన సీసీ కెమెరాలు వాహనాలను రికార్డ్ చేయలేకపోతున్నాయి. వాటి పర్యవేక్షణను ఎవరు చూస్తున్నారో ఎవరికి తెలియని పరిస్థితి ఏర్పడింది. లక్షలాది రూపాయలను వెచ్చించి ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ వాటిని పట్టించుకునే వారే కరువైనారు. అయితే ఏదైనా నేరాలు జరిగినప్పుడు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆ సమయంలో హడావిడి చేసి సీసీ కెమెరాలపై సమీక్షించి తర్వాత మర్చిపోతున్నారు.

### గ్రామపంచాయతీలో అదే దుస్థితి

గతంలో గ్రామ పంచాయతీల పాలన ఉన్న సమయంలో ప్రతి గ్రామపంచాయతీ నుండి లక్షలాది రూపాయలు వెచ్చించి సీసీ కెమెరాలను గ్రామంలోని ప్రధాన కూడలిల వద్ద ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి ఎందుకు పనికి రాకుండా పోయినాయి. లక్షలాది రూపాయల డబ్బులను ఖర్చు చేసి సీసీ కెమెరాలను కొనుగోలు చేసి ఏర్పాటు చేసిన వాటిని పర్యవేక్షణ లోపం కారణంగా ఎందుకు పనికిరాకుండా పోయినాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉద్దేశం మంచిదే అయినప్పటికీ ప్రస్తుతం పర్యవేక్షణ లేకపోవడం వల్ల వాటి పరిస్థితి దయనీయంగా మారిపోయినాయి. ఈ సీసీ కెమెరాలు ఎవరి పర్యవేక్షణలో ఉన్నాయో అర్థంకాక వాటిని పట్టించుకునే వారు లేక కరెంటు స్తంభాలకు వృధాగా ఉండిపోతున్నాయి.

### మున్సిపల్ శాఖ లేదా పోలీస్ శాఖ చర్యలు తీసుకునేనా

ప్రస్తుతం 765 డి జాతీయ రహదారిపై అన్నారం నుండి గుమ్మడిదల వరకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదన్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకునే వారే కరవయ్యారు. ఈ కెమెరాల విషయమై మున్సిపల్ శాఖ పరిధిలో ఉన్నందున మరియు నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ శాఖ అధికారులైన చర్యలు తీసుకొని వినియోగంలోకి తీసుకు వస్తారా లేదా అన్న విషయంపై వ్యాపార సంస్థల ప్రతినిధులు వాహనదారులు చర్చించుకుంటున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వినియోగంలోకి తీసుకురావాలని రెండు శాఖల అధికారులను కోరుతున్నారు.



# సల్లంగా చూడు తల్లి



- తునికి నల్లపోచమ్మ అమ్మవారికి న్యాయమూర్తి మొక్కులు
- ఎన్.ఐఏ అధికారి విశాల్ గౌతమ్

**కౌడిపల్లి, జూన్ 8 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం జిల్లాలో ప్రసిద్దిగాంచిన తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న మేడ్చల్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి అర్జున్, ఎన్ఐఏ అధికారి విశాల్ గౌతమ్, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా దేవాలయ ఈ.ఓ. రంగా రావు గ్రామ పెద్దలు ఘనంగా పూర్ణ ఖుంభం తో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ పూజారులు శివప్ప,రాజేష్ లు ఆలయంలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు . ఈ సందర్బంగా అతిథులను ఆలయ ఈవో రంగారావు తునికి గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. న్యాయమూర్తి అర్జున్, ఎన్.ఐ.ఏ.ఆఫీసర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని కోరు కుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేవస్థాన ఈ.ఓ.రంగారావు ను అడిగి న్యాయమూర్తి దేవస్థానానికి చెందిన చరిత్రను, ఆచారాలను తెలుసుకున్నారు. దేవస్థానం సమీపంలో సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్న ఆచారాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దేవస్థానాన్ని సందర్శించుకోవడం సంతోషం వ్యక్తం చేస్తూ, దేవస్థాన నిర్వహణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఎస్ ఐ రంజిత్ కుమార్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి కోర్టు కానిస్టేబుల్ దిలీప్, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# స్టేట్ టీం క్యాంపునకు అండర్ 14కు ఎంపిక

- అభినందించిన హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం



**వెల్దుర్తి, జూన్ 8 (సిరి న్యూస్):** యంగ్ స్టార్ క్రికెట్ లీగ్ నేషనల్ టోర్నమెంట్లో భాగంగా ఏ. వై. ఆర్. క్రికెట్ గ్రౌండ్, బి.యన్ రెడ్డి నగర్, హైదరాబాద్ యందు క్రికెట్ టోర్నమెంట్ గత నెలలో నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి లో పదవ తరగతి చదువుతున్న శశ్రీత్ గౌడ్ చర్లపల్లి గ్రామస్తుడు. తెలంగాణ స్టేట్ టీం క్యాంపునకు అండర్ 14 కు ఎంపిక కావడం జరిగింది. ఈ విద్యార్థిని ని మండల విద్యాధికారి ఏ. యాదగిరి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేయడం జరిగింది. జీవితంలో తెలంగాణ టీంకు మరియు ఇండియా టీంకు సెలక్షన్ కావాలని కొనియాడడం జరిగింది. ఈరోజు బడిబాటలో భాగంగా చర్లపల్లి గ్రామానికి సందర్శించినప్పుడు గ్రామంలో ఉన్నటువంటి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, గ్రామస్తులు పెంటా రెడ్డి, మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి మిగతా గ్రామస్తులు అందరు కలిసి విద్యార్థిని సన్మానం చేయడం జరిగింది. విద్యార్థి జీవితంలో రాష్ట్ర స్థాయికి,నేషనల్ స్థాయికి ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు కొనియాడారు.

# మాయమాటలతో మహిళకు బురిడీ

- నిలువు దోపిడీ చేసిన ఇద్దరు దుండగులు

**మనోహరాబాద్, జూన్ 8 (సిరి న్యూస్ :** బస్సు కోసం ఎదురు చూస్తున్న మహిళకు మరో మహిళతో పాటు ఒక వ్యక్తి ఇద్దరు కలిసి మాయ మాటలు చెప్పి మద్యం తాగించి నిలువు దోపిడీ చేసిన సంఘటన మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామ శివారులోని ఓ దేవాలయం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మన్నె రామవ్వ అనే మహిళ తన సొంత గ్రామమైన గజ్వేల్ నుండి పాములపర్తి గ్రామానికి వెళ్లడానికి బస్ స్టాప్ వద్ద బస్సు కోసం ఎదురుచూస్తుంది. ఆ సమయంలో గుర్తు తెలియని ఒక మహిళతో పాటు మరో వ్యక్తి బైక్ పై వచ్చి పాములపర్తి గ్రామానికి తీసుకెళ్తామని మాయ మాటలు చెప్పి బైక్ పై ఎక్కించుకొని మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామ శివారులో ఉన్న క్యాతమ్మ దేవాలయం వద్దకు తీసుకొచ్చి మద్యం తాగించారు. మద్యం మత్తులో ఉన్న మన్నె రామవరం మెడలో ఉన్న తులం బంగారు గుండ్ల ఆభరణం తో పాటు 50 తులాల కాళ్ల కడియాలను దోపిడీ చేసి పారిపోయినట్లు ఎస్సై తెలిపారు. బాధిత మహిళా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



- ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య

**వెల్దుర్తి, జూన్ 8 (సిరి న్యూస్) :** బడిబాటలో భాగంగా ఈరోజు చర్లపల్లి, శంషిరెడ్డిపల్లి తాండ, ఆరెగూడెం, ఎల్కపల్లి గ్రామాలను వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సందర్శించడం జరిగింది. ఈరోజు దీనియందు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల్లో చేర్పించితే వచ్చే లాభాల గురించి తెలియజేయడం జరిగింది ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులచే మాట్లాడి మా పాఠశాలలో చేర్పించుకునే విధంగా ప్రయత్నం చేయడం జరిగింది. ఈ గ్రామాల నుంచి వచ్చే ఒక్కొక్క విద్యార్థికి గత విద్యా సంవత్సరం 6000 రూపాయలు చొప్పున మంజూరు చేసి వారి సొంత అకౌంట్లో వేయడం జరిగింది ప్రతి సంవత్సరం కూడా 6000 రూపాయలు చొప్పున రవాణా భత్యం ఇవ్వబడుతుంది, పియం శ్రీ కింద మంజూరైన వసతుల గురించి తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అర్చన, దివ్య,శైలజ,వెంకటరెడ్డి,రాము, రాజు, యాదగిరి, వాణిశ్రీ గ్రామస్తులు పాల్గొన్నారు.



# తాజామాజీ జడ్పీటీసీ దాతృత్వం

- ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత
- తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త



**శివంపేట్, జూన్ 8 (సిరి న్యూస్) :** శివంపేట్ మండల అల్లిపూర్ గ్రామానికి చెందిన పాంబండ మంజుల ముత్యాలు కూతురు పవిత్ర, వివాహనికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘుగౌడ్ రామకృష్ణ గౌడ్ పాంబండ శ్రీనివాస్ సత్తయ్య ప్రవీణ్ నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ వృత్తిలో పదవి విరమణ తప్పదు



- ఘనంగా పదవి విరమణ అభినందన సభ

**కొల్చారం, జూన్ 8 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన తిమ్మన గారి ఆంజనేయులు కండక్టర్ స్థాయి నుండి వివిధ కేటగిరిలో ప్రమోషన్ సాధిస్తూ పదవి విరమణ సమయంలో హైదరాబాద్ ఉప్పల్ డిపోలు అసిస్టెంట్ డిపో మేనేజర్ గా విదులు కొనసాగిస్తూ ఇటీవల పదవి విరమణ చేయడంతో చాలా రోజుల నుండి కొల్చారంలో ఉండి గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు కండక్టర్ ప్రయాణం చేపట్టిన ఆంజనేయులు మెదక్ డిపోలో అడ్మినిస్ట్రేషన్ లో పనిచేశారు ప్రమోషన్ రావడంతో నారాయణఖేడ్లు విధులు నిర్వహించి అక్కడి నుంచి మరో చోటికి ప్రమోషన్తో వెళ్లడం అక్కడ కూడా మంచి హోదా లభించి పనులు చేయడంతో చివరకు హైదరాబాదు లోని ఉప్పల్ డిపోలో అసిస్టెంట్ డిపో మేనేజర్ గా పని చేస్తూ పదవి విరమణ చేయడంతో పలువురు కండక్టర్లు డ్రైవర్లు టి ఎస్ ఆర్ టి సి ఉన్నత స్థాయి అధికారులు వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు.. కండక్టర్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో పదవి విరమణ సమావేశం కన్నుల పండగ నిర్వహించారు కండక్టర్ సాయి అధికారి ఒక డిపులు అసిస్టెం ట్ డిఎంగా పనులు నిర్వహించడం అందరికీ సర్వసాధరనం కాదని అక్కడికి వచ్చిన వ్యక్తులు శ్రేయోభిలాషులు బంధువులు ఆంజనేయులు కుటుంబాన్ని ఆయనకు సహకరించిన ఆయన సతీమణి శకుంతలను అభినందించారు అందరూ శాలువాలు బహుమతులను అందజేశారు.. చిరకాల స్నేహితులతో పాటు కొల్చారం గ్రామానికి చెందిన వారే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన చాలామంది కార్యక్రమానికి విచ్చేసి కండక్టర్ అంజన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా పంపిణీలో ఇబ్బందులు తలెత్తవద్దు

- ఈ పాస్ డివైస్‌లో కొత్త సాఫ్ట్ వేర్ విధానంపై ఆరా
- చౌకధరల దుకాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ కలెక్టరేట్, జూన్ 8, (సిరి న్యూస్) :** ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఆదివారం జిల్లాలోని రామాయంపేట మండలం అక్కన్నపేటలోని చౌక ధరల రైస్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించి బియ్యం నాణ్యతను, ఈపాస్ డివైస్ లో కొత్తగా వచ్చిన సాఫ్ట్ వేర్ పని విధానాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



- నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు
- ముగ్గురుపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు
- ఎస్సై శంకర్

**అల్లాదుర్గం, జూన్ 8 (సిరిన్యూస్) :** నిబంధనలకు విరుద్ధంగా. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రమైన అల్లదుర్గంలోని ఐబి చౌరస్తాలో వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో ఆల్కహాల్ స్థాయిలను పరీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పించారు . రోడ్డు ప్రమాదాలను నివారణకు పోలీస్ శాఖ ఎన్నో చర్యలు చేపడుతున్న. రాంగ్ రూట్, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపిస్తే జరిమాను తోపాటు, కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 20 మంది.వాహనదారులకు జరిమానా విధించారు కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు..

# అక్రమార్కులను శిక్షించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి కే.నర్సమ్మ



**రామాయంపేట, జూన్ 8 (సిరి న్యూస్) :** (రామాయంపేట సివిల్ సప్లయ్ గోదాంలో రేషన్ బియ్యాన్ని, సివిల్ సప్లయ్ అధికారుల చేతి వాటంతోనే, పక్కదారి పడుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే నర్సమ్మ ఆరోపించారు. ఆదివారం ఆమె ఒక ప్రకటనలో వివరిస్తూ.. ప్రభుత్వం నుండి రేషన్ షాపులకు సప్లయ్ కావలసిన సన్న బియ్యాన్ని, కొంతమంది పంది కొక్కలు లాగా బుక్కుతున్నారని ఎద్దేవా చేశారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టడంలో చేతివాటం చూపు తున్న, అధికారులను, అక్రమార్కులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం అందిస్తున్న, వాటిని పక్కదారి పట్టించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. రామాయం పేట లో సివిల్ సప్లయ్ గోదాం లో ఈనెల 7 వ తేదీన బక్రీద్ పండుగ రోజు సన్న బియ్యాన్ని కొంత మంది తరలించడం సరైంది కాదన్నారు.అధికారులు లేని సమయంలో, వాహనాలకు ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకుండా, సంతకాలు లేని పత్రాలతో బియ్యాని తరలించడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. కొంతమంది అధికారుల సహకారంతోనే ఇది సాధ్యమైందని, ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- ప్రాణప్రతిష్ట కార్యక్రమం విజయవంతంలో అందకి కృషి ఎనలేనిది
- గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం
- పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు

**శివంపేట్, జూన్ 8 (సిరి న్యూస్) :**
శివంపేట్ మండలం గూడూరు: శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల శిలాన్యాసం, ప్రాణప్రతిష్ట కార్యక్రమం జూన్ 5వ తేదీన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉదయం 7:40 గంటలకు మూర్తుల ప్రాణ ప్రతిష్ట పూజలు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమానికి శ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి మద్దతుగా వచ్చిన అతిధుల్లో మాజీ ఐఏఎస్ అధికారి ఎస్. నరసింగరావు, రిటైర్డ్ సెషన్స్ జడ్జ్ వి. బలరామ్, సాయి తత్వ ప్రచారకులు మైనంపాటి ప్రసాద్, డీఎస్పీ రామారావు, న్యాయవాది సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర బసవరాజ్ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు టీ. సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ పుణ్యదినాన్ని గుర్తుగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# సేవాలాల్ జగదాంబ మాత ఉత్సవాలు



**చిన్నశంకరంపేట, జూన్ 8 (సిరి న్యూస్) :** (మండల పరిధిలోని కొర్విపల్లి తాండ గ్రామంలో శ్రీ జగదంబ మాత సేవలాల్ ఉత్సవాలు ఘనంగా ఆదివారం ప్రారంభించారు. ఈ ఉత్సవాలు రెండు రోజుల పాటు నిర్వహిస్తామని తండావాసులు తెలిపారు మొదటి రోజు ఆదివారం సేవాలాల్ జగదాంబ మాతాకు బోనాలు సమర్పించారు. మహిళలు మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం తీసుకుపోయి మొక్కులు తీర్చుకున్నారు. తండా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏటా మృగశిర కార్తె నాడు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

# జోరుగా చేపల విక్రయాలు



- మృగశిర కార్తె రోజు ఎక్కువ ధర



**నర్సాపూర్, మే 8 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో మృగశిర కార్తె రోజు ఋతుపవనాలతో తొలకరి పలకరింపులు పుడమి పులకరించి రైతులు విత్తనాలు చల్లుటకు మొదలు పెట్టి రోజుగా సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించడాన్ని సూచిస్తుందని విశ్వాసం మృగశిర కార్తె రోజు చేపలు తినడం వల్ల శ్వాసకోశ రుగ్మతలు తగ్గుతాయనే ఆయుర్వేదిక నమ్మకానికి సంబంధించిన సమయంగా చెప్పవచ్చు చేపలు తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు, ముఖ్యంగా ఉబ్బసం తగ్గుతాయని లేదా నయం అవుతాయని చాలా మంది ప్రజలు నమ్ముతారు .నర్సాపూర్ రహదారిపై చేపల అమ్మకం జోరుగా సాగింది ప్రధాన రహదారి పై అమ్మకం దారులు మామూలు రోజులలో చేపల ధర కంటే మృగశిర కార్తె రోజు ఎక్కువ ధరకు అమ్మిన వినియోగదారు చేపలను అధికంగా కొంటున్నారు ఎందుకంటే మృగశిర కార్తీకం ఒక ముఖ్యమైన సాంస్కృతిక కార్యక్రమం, ప్రజలు వారికంగా చేపలు తినడం సంప్రదాయంగా పాటిస్తారు.

# రైతులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులకు సబ్సిడీపై జిలుగ విత్తనాలు
- వ్యవసాయ అధికారి రాజేష్

**అల్లాదుర్గం, జూన్ 8 (సిరిన్యూస్) :** మండల రైతులకు.. సబ్సిడీపై అందుబాటులో జిలుగ విత్తనాలు ఉన్నాయని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్ అన్నారు. శనివారం మాట్లాడుతూ 30 కేజీలు జిలుగు బస్తా 4275 ఉండగా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా.....2 137.. 50/ప్రభుత్వం అందిస్తుందని ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని, ఒక రైతుకు ఒక బ్యాగే ఇవ్వబడుతుందని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్బుక్ జిరాక్స్ తో అల్లాదుర్గంలోని రైతు వేదికకి రావాలని కోరారు.

# హ్యాపీలైఫ్ ఫౌండేషన్ చేయూత

- పంచాయతీ కార్మికుడికి నిత్యవసర సరుకులు అందజేత

**కౌడిపల్లి, జూన్ 8 (సిరి న్యూస్) :**మండల పరిధిలోని కన్నారం గ్రామానికి చెందిన పానుగంటి శాఖయ్య గ్రామంలో పంచాయతీ కార్మికునిగా విధులను నిర్వహిస్తున్నాడు. ఇటీవల శాఖయ్య ఊపిరితిత్తుల సమస్యతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పూర్తిగా ఆక్సిజన్ పై ఆధారపడడంతో విషయాన్ని తెలుసుకున్న హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు శాఖయ్య ఇంటికి ఆదివారం చేరుకుని శాఖయ్య కుటుంబ సభ్యులకు మూడు నెలల సరిపడా నిత్యవసర సరుకులు అలాగే రెండు వేల రూపాయల నగదును అందజేశారు .ఈ కార్యక్రమంలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు రాజశేఖర్ గౌడ్ , ట్రెజరర్ బెస్తా నరేష్ ,గ్రామ యువకులు ,తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌ల అభివృద్ధికి సహకారం

- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్‌పూర్‌లో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**పటాన్ చెరు, జూన్ 8 (సిరి న్యూస్) :** నియోజకవర్గ పరిధిలోని ముదిరాజుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ భవనం పనులకు ఆయన ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సేవా దృక్పథం.. ధైర్యానికి మారుపేరైన ముదిరాజులు తెలంగాణ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ముదిరాజుల కోసం సొంత నిధులచే సంక్షేమ సంఘ భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పటాన్ చెరువులోని ముదిరాజ్ భవన్ ను రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు. అమీన్పూర్ లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ నిర్మాణానికి సైతం త్వరలోనే నిధులు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ. ముదిరాజులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. పటాన్ చెరువు నియోజకవర్గము నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ముదిరాజులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బాలరాజు, ఉపేందర్, కృష్ణ, బిజీలీ రాజు, చదువుల మల్లేష్, రాములు, బాశెట్టి అశోక్, రాజేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్స్ చాకచక్యం

- వ్యక్తి ప్రాణాలు కాపాడిన బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్స్



**సంగారెడ్డి, జూన్ 8 (సిరి న్యూస్) :**డయల్ 100 కాల్ కు త్వరితగతిన స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్స్ మహేందర్, మేషక్ సంగారెడ్డి రూరల్ పోలీసులు ఆదివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో డబల్ బెడ్ రూమ్, ఫసల్వాదిలో యూనిస్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో మనస్థాపానికిలోనై ఆత్మ హత్య చేసుకొని చనిపోతున్నాను అని డైల్ 100 కు వచ్చిన సమాచారానికి సత్వరమే స్పందించిన బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లు అతనిని మాటల్లో పెట్టి అతని అడ్రస్ ఫసల్వాడి డబల్ బెడ్ రూమ్ కు చేరుకొని ఎండి యూనిస్ ను కాపాడినారు. యూనిస్ కు కౌన్సిలింగ్ ఇచ్చి, అతని బాబాయ్ మౌలాలి కి అప్పగించడం జరిగింది.

# గోవిందరాజ స్వామికి గొడుగుల సమర్పణ



**హత్నూర, జూన్ 8 (సిరి న్యూస్) :**హత్నూర గ్రామానికి చెందిన ఇండియా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రామ రాజ్య కల్చర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ ట్రస్టీ కలువ చంద్ర శేఖర్ రావు తిరుపతి తిరుమల దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరిగే శ్రీ గోవిందరాజ స్వామివారి బ్రహ్మోత్సవ మహోత్సవం - 2025 పర్వదినాలను పురస్కరించుకొని, జూన్ 6 నాడు మా ఇండియా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రామ రాజ్య కల్చర్ (ఐ ఐ ఐ ఆర్ ఆర్ సి) ట్రస్ట్ తరఫున స్వామివారికి గొడుగులు సమర్పించేందుకు అవకాశం కలగడం మా జీవితంలో ఒక అపూర్వమైన దైవిక అనుగ్రహంగా భావిస్తున్నాను. ఈ పవిత్ర సేవలో పాల్గొనే సద్భాగ్యం కల్పించిన టీ టీ డి ఛైర్మన్ బిఆర్ నాయుడుకి, మాట్రస్ట్ కార్యదర్శి వెంపటి మాధవ నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి శ్రేయస్సు దాయకమైన సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకుస్వామివారికృప ఎప్పటికీ ఉండాలని ప్రార్థిస్తున్నాం. మా ట్రస్ట్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ ట్రస్టీ కలువ చంద్ర శేఖర్ రావు, ట్రస్టీ రేబల్లి శ్రీకాంత్, ట్రస్టు ఖజానాదారు కుమారి నాదెండ్ల పల్లవి పాల్గొన్నారు


# కుంటుపడిన అభివృద్ధి



- సీసీరోడ్ల పరిస్థితి అధ్వాన్నం
- కాలనీవాసుల వద్ద అక్రమంగా డబ్బులు వసూళ్లు
- గత పాలకుల అవినీతి వల్లే ఇలాంటి దుస్థితి
- బీఆర్ఎస్ యువనేత ఐలాపూర్ మాణిక్ యాదవ్

**అమీన్ పూర్, జూన్ 8 (సిరి న్యూస్) :** గత పాలకుల అవినీతి వల్ల పటేల్ గూడ గ్రామం కాలనీల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని బిఆర్ఎస్ యువనేత ఐలాపూర్ మాణిక్ యాదవ్ తెలిపారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడ ప్రాంతంలోని పలు కాలనీలను పర్యటించి కాలనీ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత పాలకుల అవినీతి వల్ల పటేల్ గూడ గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని కాలనీల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని, పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు ఆధునికరణ, వీధిలైట్లు, మిషన్ భగీరథ వాటర్ పేర్లతో కాలనీవాసుల దగ్గర అక్రమంగా డబ్బులు వసూలు చేయడం అనేది చాలా దుర్మార్గమని అన్నారు. ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, కాలనీ అభివృద్ధి పనులకు 5050 రేషియో వంటి అవకతవక పద్ధతులను పూర్తిగా నిరాకరించాలని సూచించారు. ప్రజలు తమ స్వంత డబ్బుతో అభివృద్ధి పనులు చేసుకుంటే ప్రజాప్రతినిధులు, పాలకులు పని చేయాల్సిన అవసరం ఏముందని ధ్వజమెత్తారు, ప్రజలు ఓట్లు ఎవరికెయ్యాలి. ఎందుకెయ్యాలి అనే ప్రశ్నను వినిపించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కాలనీవాసులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సహకారం, పారదర్శకతతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది అని అన్నారు.

# రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి




- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, (సిరి న్యూస్) :** రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. ఆదివారం రోజున రైతు మహోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు మహోత్సవ కార్యక్రమం గత 3 రోజులుగా హుస్నాబాద్ పట్టణంలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో ఎంపిక చేయవలసిన కారణం సిద్దిపేట జిల్లాతో పాటు చుట్టూ కరీంనగర్ జనగాం హన్మకొండ జిల్లాల నుండి వచ్చిన రైతులు 3 రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వ్యవసాయంలో లేటెస్ట్ టెక్నాలజీ వివద మార్పులు గూర్చి చాలా క్లుప్తంగా తెలుసుకున్నారు. మరెన్నో అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి సిద్దంగా సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలని మహారాష్ట్ర రైతాంగం అరటి సాగుకు 1980- 85 ప్రాంతంలో డ్రిప్ ను ఉపయోగించేవారు. ఒక ఎకరం 1500 మొక్కల అరటి నాటడం. నీళ్లు ఎక్కువ అందించడం వల్ల ఒకే సైజ్ లో అరటి మొక్క ఎదుగుతాయనే అనే విషమును పూర్తి అవగాహన చేసుకొని మేరీ రకమైన పంటను పండించారు. అరటి సాగులో దేశంలో 13 శాతం ప్రపంచం లో 2శాతం అక్కడి నుండే వస్తుంది. వాతావరణం అనుగుణంగా కొంచెం మార్పు చేస్తే ఎంతో లాభాలు పొందవచ్చు అనే విషయాన్ని మహారాష్ట్ర రైతులు నిరూపించారు.నేను పనిచేసిన కామారెడ్డి జిల్లాలో లో ఎకరం లో 30 గుంటలు వరి 10 గుంటలు చేపల పెంపకం, కూరగాయలు పండ్లమొక్కలు పెట్టారు. గోవులు ఆవులు ఒక షెడ్ వేసి వాటి పేడమూత్రం వాటిని ట్యాంక్ లో నింపు నమొక్క వేర్ల దగ్గర పిచికారి చేశారు దానివల్ల ఆర్గానిక్ ఫార్మింగ్ వల్ల అధిక లాభాలు పొందారు. రైతు నేర్చుకోవడం, నేర్చుకున్న దాన్ని అవలంబించుకునే స్వభావంతో వ్యవసాయం లాభసాటిగా చేస్తున్నారు. 3 రోజులో సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయ యాంత్రీకరణ, ఒక పంట నుండి దిగుబడి ఎలా సాధించగలం. వివిధ స్టాల్ లలో వివిధ విత్తనాలు, నూతన సాంకేతిక పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాల గూర్చి అందరు రైతులు పూర్తి అవగాహన తెలుసుకున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవనం పశుసంవర్ధక శాఖ మత్స శాఖ బ్యాంకింగ్ ఇతర ప్రైవేటు రంగాల ప్రతినిధులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయినందుకు ధన్యవాదాలు ఇలాంటి కార్యక్రమాలు చాలా జరుపుకుని ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్కు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమాన్ని కృషి చేసిన వివిధ శాఖల అధికారులకు ప్రజాప్రతినకు శాలువాద సత్కరించారు.

# ముదిరాజ్ భవనానికి భూమిపూజ

- పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు, జూన్ 8 (సిరిన్యూస్) :** పటాన్‌చెరు నియోజకవర్గంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌పూర్ నవ్య రోడ్ లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ భూమిపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సామాజికంగ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ముదిరాజ్ భవన్ వంటి అవసరమైన వసతులు ఎంతో అవసరం అని ఈ భవన నిర్మాణం స్థానికుల సమాజాభివృద్ధికి తోడ్పడుతుంది అని, ఈ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాగంటి మృతిపట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**పటాన్ చెరు, జూన్ 8 (సిరి న్యూస్) :** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు సీనియర్ నాయకులు మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరుసగా మూడుసార్లు శాసన సభకు ఎన్నికై.. ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సాధించుకున్న గోపీనాథ్ మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# డ్రగ్స్‌ని తరిమికొడదాం

- యువతని కాపాడుకుందాం
- మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు
- మత్తు పదార్థాల రహిత జిల్లా ధ్యేయంగా
- పోలీస్ శాఖకు సహకరించాలి
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట, (సిరి న్యూస్) :** గంజాయి, మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, డ్రగ్స్ ని తరిమికొడదాం, యువతని కాపాడుకుందాం అని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలలో అనుమానాస్పద ప్రదేశాలలో మత్తు పదార్థాలను గుర్తించే శిక్షణ పొందిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు స్థానిక పోలీస్ అధికారులతో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు, యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని.. మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.. డ్రగ్స్. పోక్స్ చట్టం. సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు గ్రామాలలో యువతను విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం ఆసనం చేసుకోకూడదన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి డ్రగ్స్ ఇతర పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు.